సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం । 25 । ఆగస్టు । 2024


వినాయక చవితి సమీపిస్తుండటంతో తుది మెరుగులు దిద్దుకుంటున్న గణనాథులు


విశాఖ: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో వివిధ వేషధారణల్లో అలరించిన చిన్నారులు

ప్రత్యేక సెక్యూరిటీ తప్పనిసరి



కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై లైంగిక దాడి, హత్య ఘటన నేపథ్యంలో ప్రభుత్వ ఆస్పత్రులలో పనిచేసే మహిళా వైద్యులతో పాటు మిగిలిన వైద్యబృందాలకు భద్రత పెంచాలి. వైద్యులు, సహాయకుల పోస్టులను కూడా భర్తీ చేస్తే మరింత మేలు జరుగుతుంది. మహిళా వైద్యులకు ప్రత్యేకంగా నివాస గృహాలను నిర్మించి, అక్కడ కూడా సెక్యూరిటీని ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి.

– డాక్టర్ విశ్వామిత్ర, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్, పాడేరు

పోలీసులతో భద్రత ఉండాలి



గిరిజన ప్రాంత ఆస్పత్రుల్లో వైద్యబృందాలకు మరింత రక్షణ అవసరం. ఒక్కోసారి రోగుల బంధువులు దాడులకు పాల్పడే సమయంలో వైద్యులు, సిబ్బంది భయపడి విధులు నిర్వహిస్తుంటారు. ఈ పరిస్థితుల్లో పోలీసుల భద్రత తప్పనిసరిగా అవసరం. ప్రభుత్వం వైద్యులకు రక్షణ చర్యలతో పాటు ఆస్పత్రులలో పోలీసు భద్రతను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలి.

– డాక్టర్ ఎల్.రాము, ఏరియా ఆస్పత్రి ఇన్‌చార్జి, అరకులోయ

న్యూస్‌రీల్

స్టాఫ్ నర్స్ మీరాభానుకు పరామర్శ


పరామర్శిస్తున్న కార్మిక సంఘ ప్రతినిధులు

సాక్షి,పాడేరు: కాంట్రాక్ట్,అవుట్‌సోర్సింగ్ వైద్య ఉద్యోగులకు ప్రభుత్వం సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం దారుణమని కార్మిక సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఆత్మహత్యకు యత్నించిన స్టాఫ్ నర్స్ మీరాభాను అపస్మారక స్థితిలో ఉంది. జిల్లా సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను పరామర్శించేందుకు శనివారం సీఐటీయూ, ఏఐటీయూసీ నేతలు సుందరరావు, అమర్, వైద్య ఉద్యోగుల సంఘం నేతలు శెట్టి నాగరాజు,లక్ష్మణరావు వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెలా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ వైద్య ఉద్యోగులకు వేతనాలు చెల్లించకపోవడంతో వారంతా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో వైద్య ఉద్యోగులంతా ధైర్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి పోరాడాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే వేతన బకాయిలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

మరో ఆరుగురు చిన్నారుల డిశ్చార్జ్


డిశ్చార్జ్ అయిన పిల్లలతో డాక్టర్ చక్రవర్తి

మహారాణిపేట: కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న మరో ఆరుగురు పాసా ట్రస్ట్ ఆశ్రమ చిన్నారులు శనివారం డిశ్చార్జ్ అయ్యారు. అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నం శివారు రాజగోపాలపురంలోని పాసా ట్రస్ట్ ఆశ్రమంలో పిల్లలు విషాహారం తిని అస్వస్థతకు గురవడం తెలిసిందే. ఈ నెల 19న 38 మంది పిల్లలను కేజీహెచ్‌లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. పూర్తిగా కోలుకున్న 26 మందిని శుక్రవారం, ఆరుగురిని శనివారం డిశ్చార్జ్ చేశామని పిల్లల విభాగాధిపతి డాక్టర్ చక్రవర్తి తెలిపారు. మరో నలుగురు ఐసీయూ వార్డులో చికిత్స పొందుతున్నారని ఆయన వివరించారు.

గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట

- వేసేలా ప్రత్యేక దృష్టి
- ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశం

ముంచంగిపుట్టు: ఏవోబీ సరిహద్దులో గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ అమిత్ బర్దర్ అన్నారు. శనివారం ఆయన స్థానిక పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. కేసుల వివరాలను తెలుసుకున్న ఆయన రికార్డులను పరిశీలించారు. సరిహద్దులో గంజాయి పరిస్థితులు, మావోయిస్టుల కదలికలపై ఆరా తీశారు. నిత్యం అప్రమత్తంగా వ్యవహరించాలని, గంజాయి సాగుకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలని సూచించారు. గిరిజన గ్రామాల్లో గంజాయి వల్ల కలిగే అనర్థాల అవగాహన కల్పించాలని, గిరిజనులలో చైతన్యం తీసుకురావాలని ఆయన కోరారు. గిరిజనులు గంజాయికి దూరం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఐ రవీంద్రను ఎస్పీ ఆదేశించారు.

వివాహిత ఆత్మహత్య కేసులో నలుగురి అరెస్టు


నలుగురు నిందితులతో పోలీసులు

చింతపల్లి: మండల కేంద్రమైన చింతపల్లిలో వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటనకు సంబంధించి నలుగురుని శనివారం అరెస్టు చేసినట్టు ఎస్ఐ అరుణ్‌కిరణ్ తెలిపారు. నెయ్యిలవీధికి చెందిన వివాహిత కర్రి సత్యభారతి (28) ఈనెల 20న తన ఇంటిలో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. భర్త, అత్తమామలు, ఆడపడచు వేధింపులు తాళలేక తమ కూతురు ఆత్మహత్యకు పాల్పడిందని మృతురాలి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి భర్త మణికంత, అత్తమామలు అచ్చియ్యమ్మ, వెంకటేష్, ఆడపడచు వరలక్ష్మిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ తెలిపారు.

గృహ నిర్మాణాలకు చంద్ర గ్రహణం

- నిలిచిన బిల్లుల చెల్లింపులు
- లబ్ధిదారులపై ఆర్థికభారం
- ముందుకు సాగని పనులు
- పీఎంఏవై–వైఎస్సార్ గ్రామీణ పథకంలో 389.35 లక్షలు
- పీఎం జన్‌మన్ పథకంలో రూ.1170.70 లక్షలు పెండింగ్
- అధికారుల చుట్టూ తిరుగుతున్న పేదలు



పాడేరు మండలం తుంపాడలో బిల్లులకు నోచుకోని లబ్ధిదారులు అప్పారావు, అడపా లక్ష్మి ఇంటి నిర్మాణాలు

సాక్షి,పాడేరు: జిల్లాలో పేదల **గృహ నిర్మాణాలకు** బిల్లుల సమస్య నెలకొంది. వివి**ధ స్థాయిల్లో ఉన్న** వీటికి గత నాలుగు నెలల నుం**చి బిల్లుల చెల్లిం**పులు నిలిచిపోయాయి. కూటమి **ప్రభుత్వం అధి**కారంలోకి వచ్చి మూడు నెలలు **కావస్తున్నా బిల్లుల** చెల్లింపులకు చర్యలు తీసుకో**లేదని గిరిజనులు** వాపోతున్నారు. పీఎంఏవై–వైఎస్సా**ర్ గ్రామీణ పథ**కంలో 1075 ఇళ్లకు వివిధ స్థాయి**లో 389.35లక్షలు,** పీఎం జన్‌మన్ పథకంలో **1463 ఇళ్లకు** రూ.1170.70లక్షల మేర బిల్లు**లు చెల్లించాల్సి ఉం**ది. వీరంతా అధిక వడ్డీలకు అ**ప్పులు తీసుకువచ్చి** ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. కొంతమంది సిమెంట్, మెటల్, ఇటుక తదితర నిర్మాణ సామగ్రిని అరువు పద్ధతిలో తీసుకున్నారు. బిల్లుల చెల్లింపు నిలిచిపోవడంతో లబ్ధిదారులు గృహనిర్మాణ సంస్థ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు.

- శ్లాబ్ పూర్తయిన ఇళ్లకు కూడా బిల్లులు చెల్లించకపోవడంతో మిగతా పనులు చేపట్టలేని పరిస్థితుల్లో నిర్మాణదారులు ఉన్నారు.
- కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత గృహనిర్మాణాల బిల్లుల చెల్లింపులు జరుగుతాయని గృహనిర్మాణ సంస్థ అధికారులు చెబుతున్నా ఈ దిశగా చర్యలు కనిపించడం లేదు. ఇప్పటికే వారు ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి సమగ్ర వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచారు.
- 2021–22 ఆర్థిక సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం పీఎంఏవై–వైఎస్సార్ గ్రామీణ పథకంలో 17,111 గృహ నిర్మాణాలను మంజూరు చేసింది. ఒక్కొక్క ఇంటికి ప్రోత్సాహకాలతో కలిపి రూ.1.80 లక్షల చొప్పున కేటాయించింది. ఈ ఏడాది మార్చి నెలకు ముందే అప్పటివరకు పెండింగ్‌లో బిల్లులను అప్పటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మంజూరు చేసింది.
- కేంద్ర ప్రభుత్వం గిరిశిఖర గ్రామాల్లో ఆదివాసీల కోసం ప్రత్యేకంగా ప్రారంభించిన పీఎం జన్‌మన్ పథకంలో ఇళ్ల నిర్మాణాలకు బిల్లుల చెల్లింపు జరగకపోవడంతో లబ్ధిదారులంతా ఉసూరుమంటున్నారు. ఈ పథకంలో ఒక్కొక్క ఇంటికి కేంద్ర ప్రభుత్వం రూ.2.50 లక్షలుగా నిర్ణయించింది. 2023–24లో 8,787 ఇళ్లను ఆదివాసీలకు మంజూరు చేసింది. ఇప్పటి వరకు వివిధ స్థాయిలో 1,463 ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన ఆదివాసీలకు రూ.1170.70 లక్షల మేర చెల్లించాల్సి ఉంది. ఈ విషయంలో జాప్యం జరుగుతుండటంతో గిరిజనులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొంతమంది ఇళ్ల నిర్మాణాలను మధ్యస్తంగా నిలిపివేశారు.

ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నా



పీఎంఏవై–వైఎస్సార్ గ్రామీణ పథకంలో ఇంటి నిర్మాణం చేపట్టా. బయట నుంచి తీసుకువచ్చిన అప్పుతో అష్టకష్టాలు పడి శ్లాబ్ వరకు నిర్మాణం పూర్తిచేశా. శ్లాబ్ స్థాయి వరకు పూర్తయిన ఇంటికి సుమారు రూ.60వేల వరకు బిల్లు చెల్లించాల్సి ఉంది. పెండింగ్ కారణంగా మిగతా పనులు చేపట్టలేదు.

– కొర్రా నరేష్, లబ్ధిదారుడు, తుంపాడ, పాడేరు మండలం

పెండింగ్ బిల్లులన్నీ అప్‌లోడ్

జిల్లాలోని పీఎంఏవై–వైఎస్సార్,పీఎం జన్‌మన్ గృహనిర్మాణాలకు సంబంధించి పెండింగ్ బిల్లులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశాం. మార్చి నెల తరువాత జరిగిన ఇళ్ల నిర్మాణాలకు వివిధ స్థాయిలో బిల్లుల చెల్లింపులు జరగాల్సి ఉంది.హౌసింగ్ ఉన్నతాధికారులకు పెండింగ్ బిల్లుల సమస్యను నివేదించాం. త్వరలోనే లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది.

– బాబునాయక్, పీడీ, గృహ నిర్మాణశాఖ, పాడేరు

ఉద్యానవన మొక్కల పంపిణీ వేగవంతం

- గంజాయికి ప్రత్యామ్నాయంగా సాగు
- వివిధ జాతులకు చెందిన 3,86,772 అందజేత


గిరిజనులకు ఉద్యానవన మొక్కలను పంపిణీ చేస్తున్న సిబ్బంది

సాక్షి,పాడేరు: ఏజెన్సీలో గంజాయి సాగుకు ప్రత్యామ్నాయంగా ఉద్యానవనాల సాగుపై జిల్లా అధికార యంత్రాగం దృష్టి సారించింది. దీనిలో భాగంగా కలెక్టర్ దినేష్‌కుమార్,, ఎస్పీ అమిత్‌బర్దర్ ఆధ్వర్యంలో పంపిణీ మొదలు పెట్టారు. గంజాయి నివారణకు సంబంధించి వందరోజుల కార్యాచరణను అమలు చేస్తున్న అధికార యంత్రాంగం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఉద్యానవనాల సాగుకు అనుసంధానం చేస్తున్నారు. గంజాయి సాగుకు స్వస్తి పలికిన గిరిజన రైతులను గుర్తించి వారికి సిల్వర్ ఓక్, సీతాఫలం, జీడిమామిడి, అవకాడో, మెరింగా, డ్రాగన్ ఫ్రూట్, నారింజ, మామిడి మొక్కలను అందజేస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 3,86,772 మొక్కలను పంపిణీ చేశారు. సుమారు 4,198 ఎకరాల్లో వాటిని నాటినట్టు అధికారవర్గాలు తెలిపాయి.

వేతనాలు చెల్లించకుంటే ఎలా బతికేది?


ఆస్పత్రి సూపరింటెండెంట్ విశ్వామిత్రకు సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మిక సంఘ ప్రతినిధులు

- కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ వైద్య, టెక్నికల్ సిబ్బంది ఆవేదన
- జిల్లా సర్వజన ఆస్పత్రి ఎదుట ధర్నా
- వైద్యులు ఓపీ నిర్వహించినా సిబ్బంది లేక అందని సేవలు
- సమస్య పరిష్కరించకుంటే ఆందోళనకు దిగుతాం
- ఏడు నుంచి సమ్మె చేపడతామని హెచ్చరిక



జిల్లా ఆస్పత్రి ఎదుట ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది, కార్మిక సంఘాల ప్రతినిధులు



సిబ్బంది లేకపోవడంతో మందులు, ఎక్స్‌రే గది వద్ద రోగుల పడిగాపులు

సాక్షి,పాడేరు: వేతనాలు చెల్లించకుంటే కుటుంబాలతో ఎలా బతికేదని జిల్లా సర్వజన ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ వైద్యసిబ్బంది, టెక్నికల్ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. వీరంతా శనివారం ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు విధులకు హాజరు కాకుండా జిల్లా ఆస్పత్రి ఎదుట ఆందోళన చేశారు. వీరికి సీఐటీయూ,ఏఐటీయూసీ కార్మిక సంఘాలు, వైద్య ఉద్యోగుల సంఘ ప్రతినిధులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు మాట్లాడుతూ ప్రతినెలా వేతనాలు చెల్లించకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ధ్వజమెత్తారు. వేతన బకాయిలను వెంటనే చెల్లించి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఖాళీగా ఉన్న వైద్యపోస్టులను భర్తీ చేసి పనిభారం తగ్గించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

వైద్యసేవలందక ఇబ్బందులు

కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ వైద్య సిబ్బంది, టెక్నికల్ సిబ్బంది ఉదయం నుంచి సాయంత్రం వరకు ధర్నా చేయడంతో వైద్యసేవలందక రోగులు ఇబ్బందులు పడ్డారు. వైద్యులు ఓపీలో సేవలందించినప్పటికీ సిబ్బంది ధర్నా చేయడంతో రక్తపరీక్షలు, ఎక్స్‌రే సేవలు అందకపోవడంతోపాటు మందుల పంపిణీ జరగలేదు. ఎక్స్‌రే యూనిట్, రక్తపరీక్షల కేంద్రం వద్ద రోగులు బారులు తీరారు. సిబ్బంది లేక నిరాశతో వెనుదిరిగారు. ఒకరిద్దరు రోగులకు అత్యవసరవైద్యం అందించారు.

బకాయిలు చెల్లించకుంటే ఏడు నుంచి సమ్మె.. కార్మిక సంఘాల హెచ్చరిక

జిల్లా ఆస్పత్రిలోని కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ వైద్యసిబ్బందికి వేతన బకాయిలు వెంటనే చెల్లించి, ఖాళీ పోస్టులను తక్షణం భర్తీ చేయకుంటే వచ్చే నెల ఏడునుంచి వారంతా సమ్మెకు దిగుతారని కార్మిక సంఘాల ప్రతినిధులు హెచ్చరించారు. సీఐటీయూ, ఏఐటీయూసీ ప్రతినిధులు ఎల్.సుందరరావు, జల్లి రాజబాబు, అమర్ మాట్లాడుతూ వేతన బకాయిలు చెల్లించాలని పలుసార్లు అధికారులు, ప్రభుత్వానికి విన్నవించుకున్నా ఫలితం లేకపోయిందన్నారు. దీని వల్ల వారంతా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. చివరకు కుటుంబ పోషణ కష్టంగా మారడంతో అవుట్ సోర్సింగ్ స్టాఫ్‌నర్స్ మీరాభాను ఆత్మహత్యకు యత్నించడం బాధాకరమన్నారు. ప్రభుత్వం స్పందించి వేతన బకాయిల చెల్లింపు సమస్యను వెంటనే పరిష్కరించకుంటే అన్నివిభాగాల వైద్యసిబ్బందితో వచ్చేనెల 7నుంచి సమ్మెకు దిగుతామని స్పష్టం చేశారు. ఈ మేరకు జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విశ్వామిత్రకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల ప్రతినిధులు అనంత్, ఎలీషా, సరోజిని, స్వామి, రాంబాబు, భవాని, చంటి, శ్రీను, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ మరింత బలోపేతానికి కృషి

- ఆ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు
- కీలక పదవి కేటాయింపుతో అభినందనల వెల్లువ


పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజును అభినందిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

పాడేరు: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా బాధ్యతగా పనిచేసి, ఏజెన్సీలో పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తానని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరాజు పేర్కొన్నారు. పార్టీ పదవి ప్రకటించిన నేపథ్యంలో శనివారం ఆయన మాట్లాడారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి అధిష్టానం ఆశయసాధనకు కృషి చేస్తానన్నారు. ఈ అవకాశం కల్పించిన వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీశ్రేణులందరికీ అందుబాటులో ఉండి వారికి అండగా నిలుస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు వెల్లువెత్తాయి. వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు కూడా సురేష్‌కుమార్, కిల్లు కోటిబాబు నాయుడు, పార్టీ సోషల్ మీడియా విభాగం నాయకుడు కూడ సుబ్రమణ్యం, పార్టీ మండల అధ్యక్షుడు సీదరి రాంబాబు, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు దన్నేటిపలాసి రాంబాబు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు శనివారం ఆయనను కలిశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

రోడ్డెక్కిన పాలిటెక్నిక్ విద్యార్థులు


నీళ్ల సాంబారు పాత్రతో కలెక్టరేట్‌కు చేరుకున్న పాడేరు పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు

- నీళ్ల సాంబారు..పచ్చడి మెతుకులతో భోజనం పెడుతున్నారని ఆవేదన
- కలెక్టరేట్‌ను ముట్టడించి ఆందోళన
- మెనూ అమలుకు జేసీ అభిషేక్ గౌడ్ హామీతో శాంతించిన విద్యార్థులు


జేసీ అభిషేక్‌గౌడ్‌కు పాత్రలోని నీళ్ల సాంబారును చూపిస్తున్న విద్యార్థులు

సాక్షి,పాడేరు: మెనూ అమలు చేయకుండా నీళ్ల సాంబారు.. పచ్చడి మెతుకులతో భోజనం పెడుతున్నారంటూ స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు రోడ్డెక్కారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం రాత్రి వీరంతా కలెక్టరేట్‌ను ముట్టడించి ధర్నా చేశారు. వంట పాత్రతో సాంబారు, ఖాళీ కంచాలతో కలెక్టరేట్‌కు చేరుకున్న వారు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. డైట్ బిల్లులు అందడం లేదని చెప్పి నీళ్ల సాంబారు, పచ్చడితోనే రోజు సరిపెడుతూ రోజువారి మెనూ అమలు జేయడం లేదని వారు వాపోయారు. తమకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న జాయింట్ కలెక్టర్ అభిషేక్‌గౌడ్ అక్కడికి చేరుకున్నారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. అక్కడే ఉన్న వంటపాత్రలోని సాంబారును పరిశీలించారు. మెనూ అమలుకు చర్యలు తీసుకుంటామని జేసీ హామీ ఇవ్వడంతో వారు ఆందోళనను విరమించారు.పాడేరు సీఐ నవీన్‌కుమార్ కలెక్టరేట్ వద్ద బందోబస్తు నిర్వహించారు.

భారీ వర్షం.. స్తంభించిన జనజీవనం

- రాజవొమ్మంగి మండలంలో పొంగిన వాగులు
- నిలిచిన రాకపోకలు


వట్టిగెడ్డ రిజర్వాయర్ పొర్లుకట్టుపై నుంచి ప్రవహిస్తున్న వరదనీరు


జడ్డంగి వద్ద ప్రధాన రహదారిపై ఉధృతంగా ప్రవహిస్తున్న కొక్కెరగెడ్డ లోంచి రాకపోకలు

రాజవొమ్మంగి: మండలంలో శనివారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షానికి జనజీవనం స్తంభించింది. వాగులు వంకలు పొంగడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి . జడ్డంగి వద్ద ప్రధాన రహదారిపై కొక్కెరగెడ్డ ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు ఇబ్బంది తలెత్తింది. ఈ ప్రాంతంలో జరుగుతున్న ఎన్‌హెచ్516ఈ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా చెరువులోంచి డైవర్షన్ రహదారి ఏర్పాటు చేశారు. కాగా ఒక్కసారిగా వాగు పొంగి చెరువు నిండిపోవడంతో వరద నీరు దిగువకు వచ్చేస్తోంది. రాజవొమ్మంగి–అమ్మిరేఖల మధ్య చిన్నే రు, పెద్దేరు పొంగి ప్రవహిస్తున్నాయి. వీటివల్ల వట్టిగెడ్డ జలాశయంలోకి భారీగా వరద నీరు చేరుతోంది. వరద నీరు పొర్లు కట్టుపై నుంచి దిగువకు ప్రవహిస్తోంది. లబ్బర్తి, నెల్లిమెట్ల, లాగరాయి, శాంతి నగర్ వద్ద వాగులు పొంగడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

క్లుప్తంగా

ఘాట్ మలుపు వద్ద ఆటో-కారు ఢీ

- ఐదుగురికి తీవ్ర గాయాలు



ప్రమాదంలో ధ్వంసమైన ఆటో

పాడేరు: పాడేరు-చోడవరం ప్రధాన రహదారి ఘాట్‌లోని యేసు ప్రభు మలుపు వద్ద కారు-ఆటో ఢీకొన్న సంఘటనలో ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. పాడేరు నుంచి ప్రయాణికులతో మైదాన ప్రాంతానికి వెళ్తున్న ఓ ఆటోను మైదాన ప్రాంతం నుంచి వస్తున్న కారు యేసుప్రభు మలుపు వద్ద బలంగా ఢీకొంది. ఈ సంఘటనలో ఆటో ప్రయాణిస్తున్న పాడేరు పట్టణానికి చెందిన కె.రంభ, కె.మైన, కె.నందిని, కె.పద్మ, ఆటోడ్రైవర్ బాబుకు గాయాలయ్యాయి. వీరిని 108 వాహనంలో పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్సలు కల్పిస్తున్నారు. క్షతగాత్రుల కుటుంబ సభ్యులు తమ వారికి మెరుగైన వైద్య చికిత్సలు కల్పించాలని, న్యాయం చేయాలని కొద్దిసేపు పాడేరు పోలీసు స్టేషన్ వద్ద ఆందోళన చేశారు. ఆ తర్వాత విరమించారు. ఈ ప్రమాదంలో ఇరువర్గాలపై పోలీసులు కేసులు నమోదు చేశారు.

పురుగు మందు తాగి యువతి ఆత్మహత్య



లోవేశ్వరి

వై.రామవరం: దేవరమడుగులు గ్రామానికి చెందిన గంత లోవేశ్వరి (23) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ ఎం.సంతోష్ కుమార్ తెలియజేసిన వివరాలు.. కుటుంబ సభ్యులపై కోపగించి శుక్రవారం ఉదయం ఇంటి వద్దనే పురుగులమందు తాగింది. ఆమెను స్థానిక సీహెచ్‌సీకి వెంటనే తరలించగా, మెరుగైన వైద్య సేవల కోసం అక్కడి వైద్యాధికారులు కాకినాడ ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది. శనివారం ఉదయం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలియజేశారు.

ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్‌గా కంచర్ల

మద్దిలపాలెం(విశాఖ): ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ చైర్మన్‌గా డాక్టర్ కంచర్ల అచ్చుతరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపకార్ ట్రస్ట్ అధ్యక్షునిగా, సినీ నిర్మాతగా, విశాఖ సకల కళాకారుల సంక్షేమ సంఘ అధ్యక్షునిగా కంచర్ల సేవలందిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల సినీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. ఏ ప్రాంతంలో షూటింగ్ జరిగితే ఆ ప్రాంత కార్మికులకు అవకాశం కల్పించడానికి, వారి జీవనోపాధికి బాటలు వేస్తానన్నారు. అనంతరం ఆయనను కళాకారులు, పరిశ్రమలో పనిచేస్తున్న వారు ఘనంగా సత్కరించారు. ఫెడరేషన్ అధ్యక్షుడు రాజు, ఉపాధ్యక్షుడు కొండపల్లి అప్పారావు, ప్రధాన కార్యదర్శి చవల మురళీకృష్ణ పాల్గొన్నారు.



సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

ఏజెన్సీలోని ఆసుపత్రుల్లో వైద్యుల రక్షణ నిమిత్తం కచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. నైట్ డ్యూటీ ఉండే మహిళా వైద్యుల కోసం విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలి. నైట్ డ్యూటీ నిర్వహించే మహిళా వైద్యులు ఆసుపత్రికి వచ్చి ఇంటికి వెళ్లేందుకు ప్రత్యేక రవాణా సౌకర్యం కల్పించాలి. ఆసుపత్రుల్లో ఏమైనా సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులు వచ్చేలా రక్షణ చర్యలు చేపట్టాలి.

–డాక్టర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, వైద్యాధికారి, తులసిపాక పీహెచ్‌సీ, చింతూరు



కఠిన చట్టాలు అమలు చేయాలి

కోల్‌కతాల్లో వైద్య విద్యార్థినిపై హత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాగ్రత్తలు తీసుకోవాలి. ఇందుకు కఠిన చట్టాలు అమలు చేయాలి.మహిళలు విధులు నిర్వహించే ప్రదేశంలో పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలి .మహిళలపై దాడి చేయాలంటే భయపడే పరిస్థితి తీసుకురావాలి.

– కె.గీతాంజలి, వైద్యాధికారి, సీహెచ్‌సీ, ముంచంగిపుట్టు



చిత్తశుద్ధితో ప్రజా సమస్యల పరిష్కారం

అధికారులకు జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర ఆదేశం



మాట్లాడుతున్న జెడ్పీ చైరపర్సన్ సుభద్ర

మహారాణిపేట(విశాఖ): ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లపల్లి సుభద్ర ఆదేశించారు. అచ్యుతాపురంలోని ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో బాధితులకు సరైన అంబులెన్స్ సదుపాయం లేక బస్సుల్లో తరలించడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. పరిశ్రమలు ఉన్నచోట యాజమాన్యంతో మాట్లాడి ఆస్పత్రులు, అంబులెన్సుల సదుపాయం కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సుభద్ర అధ్యక్షతన స్థాయీ సంఘ సమావేశాలు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించారు. గ్రామీణాభివృద్ధి, ప్రజా సంక్షేమ పనులు, ప్రణాళికలు, ఆర్థిక సాయం, వైద్య ఆరోగ్యంపై చర్చించారు. వివిధ శాఖల అధికారులు సంబంధిత ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. వాటిపై సభ్యులు పలు ప్రశ్నలు వేయగా ఆయా శాఖల అధికారులు బదులిచ్చారు. అనంతరం జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర మాట్లాడుతూ కోటవురట్ల మండలం కైలాసపురం సంఘటన, ఫార్మా ప్రమాద సమయంలో బాధితులకు వైద్యులు అందించిన సేవలు ప్రశంసనీయమని కితాబిచ్చారు.

లబ్ధిదారులకు గృహాలు మంజూరు చేయాలి

ఎన్నికల కోడ్ ముగిసినప్పటికీ గిరిజన ప్రాంతంలో చేయూత పథకం ఇంకా కొందరికి అందలేదనే ఫిర్యాదులు వస్తున్నాయని సుభద్ర అన్నారు. అలాగే గృహ నిర్మాణాల బిల్లులు చెల్లించలేదని, ఇదివరకే దరఖాస్తు చేసుకున్నప్పటికీ కొత్త గృహాలు మంజూరు కాలేదని కూడా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఇళ్లు మంజూరు చేసి లబ్ధిదారులకు అందజేయాలని ఆమె కోరారు. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన గృహ పథకాలు కొనసాగుతాయని, పెండింగ్‌లో ఉన్న గృహ లబ్ధిదారులు ఈకేవైసీ అప్‌డేట్ చేసుకోవాల్సి ఉందని అధికారులు వివరించారు. గ్రామ సభల్లో తీర్మానం చేసిన పనులపై ఆరా తీసిన ఆమె జెడ్పీటీసీ సభ్యులకు సమాచారమివ్వాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలకు మరమ్మతులు పూర్తి చేయాలని, గిరిజన ప్రాంతాల్లో సిల్వర్ ఓక్‌తోపాటు వాణిజ్య పంటల సాగు ప్రోత్సహించాలని, కాఫీతోపాటు జీడి, మిరియాల పంటలు పండించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో 5వ స్థాయీ సంఘ చైర్‌పర్సన్ ఈర్లె అనురాధ, జెడ్పీ సీఈవో డి.సత్యనారాయణ, అధికారులు, జెడ్పీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలకు అదనపు అంబులెన్సులు

- అవసరమైన చోట కలెక్టర్ ఆధ్వర్యంలో కేటాయింపు
- ఏడింటిని ఇచ్చేందుకు ఎన్‌పీసీఐ అంగీకారం
- పాడేరు ఐటీడీఏ పీవో అభిషేక్



దివ్యాంగుడు వెంకటేశ్వర్లుకు మూడు చక్రాల వాహనాన్ని అందజేస్తున్న పీవో అభిషేక్



విద్యార్థిని రాత పుస్తకాన్ని పరిశీలిస్తున్న పీవో అభిషేక్

కొయ్యూరు: న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) సీఎస్సార్ నిధులతో ఏడు అంబులెన్స్‌లు ఇచ్చేందుకు అంగీకరించిందని పాడేరు ఐటీడీఏ పీవో అభిషేక్ వెల్లడించారు. శనివారం ఆయన శరభన్నపాలెంకు చెందిన దివ్యాంగుడు వి.వెంకటేశ్వర్లుకు మూడు చక్రాల స్కూటర్‌ను స్థానిక మండల పరిషత్‌లో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్‌పీసీఐని తాము పది అంబులెన్సులు అడిగితే ఏడు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసిందన్నారు. పాడేరు డివిజన్ పరిధిలో ఉన్న 35 పీహెచ్‌సీలలో కొన్నింటికి రెండేసి అంబులెన్స్‌లు అవసరమని, ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. రాజేంద్రపాలెం లాంటి పెద్ద పీహెచ్‌సీకి రెండు అంబులెన్స్‌లు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ధారకొండ పీహెచ్‌సీకి యూబీఐ రూ.నాలుగు లక్షలు ఇస్తే తాము పది లక్షలు కేటాయించి అంబులెన్స్ ఇచ్చామన్నారు.కొత్తగా రానున్న అంబులెన్సులు మారుమూల ప్రాంతాలకు సైతం వెళ్లేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాజేంద్రపాలెం ఆస్పత్రిలో సిబ్బంది క్వార్టర్లకు సంబంధించి కొత్తవి నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వైద్యులు ఆస్పత్రిలో విధులు నిర్వహించేటప్పుడు వి.శ్రాంతికి అవసరమైన అదనపు గదుల నిర్మాణంపై కూడా దృష్టి సారిస్తున్నట్టు చెప్పారు. కైలాసపట్నంలో కలుషిత ఆహారం ఘనటలో వసతి గృహం నిర్వాహకులు పరిస్థితిని అక్కడి ఎంపీడీవో, తహసీల్దార్లకు తెలియజేసి ఉంటే మరణాలు సంభవించేవి కాదన్నారు. కొయ్యూరులో కుస్తీ అకాడమిని బలోపేతం చేస్తామన్నారు. ప్రొటీన్ ఆధారిత ఆహారాన్ని వారికి అందించేందుకు వీలుగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మన్యం 11 మండలాల్లో ఎవరైనా కుస్తీ నేర్చుకునేందుకు ఆశక్తి ఉంటే వారికి కొయ్యూరులో ఉంచేందుకు వీలుగా ఆదేశాలు ఇస్తామన్నారు. ఒక విద్యార్థికి అదనపు ఆహారానికి రోజుకు అయ్యే ఖర్చుకు సంబంధించి అంచనా వివరాలు ఇవ్వాలని పీడీ నూకరాజును ఆదేశించారు. ఏటీడబ్ల్యూవో క్రాంతికుమార్ పాల్గొన్నారు.

సోషల్ ఉపాధ్యాయుడికి షోకాజ్ నోటీసు

బోధనలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కొమ్మిక పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయుడికి షోకాజ్ నోటీసు ఇవ్వాలని ఏటీడబ్ల్యూవో క్రాంతికుమార్‌ను ఆదేశించారు. శనివారం ఆయన రావణాపల్లి,కొమ్మిక పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థుల రాత పుస్తకాలను పరిశీలించారు. తక్కువ ప్రమాణాలు గల విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. పలు అంశాలపై ఆయన బోధించారు. విద్యార్థుల సామర్థ్యం మెరుగుపరిచేందుకు బేస్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తున్నామని పీవో తెలిపారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. జీవితంలో పైకి రావాలంటే ఇప్పటినుంచి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని, ఇందుకు పట్టుదలతో ఇష్టపడి చదవాలని కోరారు. హెచ్‌ఎంలు సంధ్య, మృధు బాషిని పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో గంజాయి సీజ్

తాటిచెట్లపాలెం(విశాఖ) : విశాఖ రైల్వే స్టేషన్‌లో గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను రైల్వే పోలీసులు శనివారం అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి సుమారు రూ. 88 వేలు ఖరీదు చేసే గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. గవర్నమెంట్ రైల్వే పోలీసు (జీఆర్పీ), రైల్వే భద్రతా దళం (ఆర్పీఎఫ్) సిబ్బంది రైల్వేస్టేషన్‌లో గల వివిధ ప్లాట్ ఫాంలలో తనిఖీలు నిర్వహిస్తుండగా మాలప్పురం, కేరళకు చెందిన అబ్దుల్ మాలిక్, మహ్మద్ ముస్ఫిర్, మహ్మద్ ఫాజిల్ అక్రమంగా గంజాయి రవాణా చేయడం గుర్తించారు. వీరు ఈ గంజాయిని విశాఖ రైల్వేస్టేషన్ మీదుగా కేరళకు తరలిస్తున్నట్లు తెలిపారు. వీరిని అదుపులోకి తీసుకుని సుమారు రూ. 88 వేల విలువైన 17.6 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని ఎస్ఐ అబ్దుల్ మారూఫ్‌కు అప్పగించినట్లు తెలిపారు. వీరిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచినట్లు జీఆర్పీ సిబ్బంది తెలిపారు.

ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఏర్పాట్ల పరిశీలన

మహారాణిపేట(విశాఖ): ఈ నెల 25న అర్ధరాత్రి నుంచి ప్రారంభంకానున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఏర్పాట్లను కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ శనివారం పరిశీలించారు. అక్కయ్యపాలెం పోర్టు స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించిన ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. డైమండ్ జూబ్లీ స్టేడియంలో మెయిన్ ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్న నేపథ్యంలో అక్కడి పరిస్థితులను గమనించారు. ట్రాక్ పునరుద్ధరణ, బారికేడింగ్, లైట్లు, టెంట్లు, క్యూలైన్లు సునిశితంగా పరిశీలించారు. అధికారులు, ఇతర సిబ్బంది ఉండేందుకు ఏర్పాటు చేస్తున్న వసతి కేంద్రాన్ని, ఎంపిక సమయంలో కూర్చునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన కౌంటర్లను చూశారు. ర్యాలీ ప్రారంభం నాటికి పనుల్లో పెండింగ్ లేకుండా ముందుగానే పూర్తి చేసుకోవాలని అధికారులకు సూచించారు. సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా ఎంపిక ప్రక్రియకు వచ్చే వారికి ముందస్తు సమాచారం అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జీవీఎంసీ, రెవెన్యూ, పోలీస్, ఈపీడీసీఎల్, వైద్య విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, ర్యాలీని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు.

భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన సీపీ

విశాఖ సిటీ: పోర్టు స్టేడియంలో సెప్టెంబర్ 5 వరకు నిర్వహించనున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి సంబంధించి భద్రతా ఏర్పాట్లను నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి శనివారం పర్యవేక్షించారు. ర్యాలీ జరిగే స్టేడియానికి వెళ్లి ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. తొక్కిసలాటకు అవకాశం లేకుండా బారికేడింగ్, ఇతర చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్మీ అధికారులతో ఇతర భద్రతా ఏర్పాట్లపై చర్చించారు.

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన

రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం



విద్యార్థులతో మాట్లాడుతున్న పీవో కట్టా సింహాచలం

రంపచోడవరం/దేవీపట్నం: గిరిజన విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం ఆదేశించారు. రంపచోడవరం మండలం ఐ పోలవరం గ్రామంలోని ఎంపీపీ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడారు. ప్రణాళికప్రకారం పాఠాలు బోధించాలని సూచించారు. పెద్దబీంపల్లిలోని ఎంపీపీ పాఠశాలను సందర్శించారు. పాఠశాలల్లో దోమలు ప్రబలకుండా చూడాలన్నారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించాలని సూచించారు. విద్యార్థులకు పుస్తకాలు, దుస్తుల పంపిణీ వివరాలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు అర్థమవుతున్నాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

వైద్యుల నిర్లక్ష్యంపై బాధితురాలికి రూ.21.6 లక్షల పరిహారం

డాబాగార్డెన్స్(విశాఖ): అపోలో ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యంపై వినియోగదారుల రక్షణ చట్టంతో ఒక బాధితురాలు రూ.21.6 లక్షల నష్టపరిహారం పొందారని సుప్రీంకోర్టు న్యాయవాది, అడ్వకేట్స్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్ (ఆశ్రా) వ్యవస్థాపకుడు హబీబ్ సుల్తాన్ అలీ తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన మాట్లాడారు. ఒక మహిళ 2011లో కడుపునొప్పితో అపోలో ఆస్పత్రిలో చేరితే గాల్‌బ్లాడర్ తొలిగించి ఆపరేషన్ చేసినట్టు ఆస్పత్రి వర్గాలు తెలిపాయన్నారు. వేరే సమస్యతో అదే ఆస్పత్రికి 2020లో వెళ్తే... శరీరంలో గాల్ బ్లాడర్ ఉందని, అందులో రాళ్లున్నాయని రిపోర్ట్ ఇచ్చారన్నారు. దీంతో ఆ మహిళ వినియోగదారుల కోర్టులో కేసు నమోదు చేయడంతో 21.60 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించినట్లు చెప్పారు. గతంలో లాజరస్ ఆస్పత్రిలో కూడా వైద్యుల నిర్లక్ష్యం వల్ల ఒక రోగి రూ.29 లక్షల నష్టపరిహారం పొందడాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కార్పొరేట్ ఆస్పత్రుల్లో తనిఖీలు చేయాలని కోరారు. సమావేశంలో ఆశ్రా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది తోట శత్రుఘ్నుడు, సభ్యులు మహ్మద్ ఇక్బాల్, జి.కిషోర్‌కుమార్, ఎండీ నజీమ్, జి.శ్యామలాదేవి, పి.హైమా, సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు

కోటవురట్ల: గొట్టివాడ సమీపంలో వరాహనది నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు దాడి చేసి రెండు ట్రాక్టర్లను పట్టుకున్నారు. వరాహనది నుంచి అక్రమంగా ఇసుక తరలిపోతోందన్న సమాచారంతో శనివారం తెల్లవారు జామున దాడి చేసి ట్రాక్టర్లను పట్టుకున్నారు. ఎటువంటి అనుమతి లేకపోవడంతో పోలీసు స్టేషన్‌కు తరలించారు.

కె.కోటపాడు : చౌడువాడ శారదానది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని కె.కోటపాడు పోలీసులు శుక్రవారం రాత్రి పట్టుకున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా రాత్రి సమయంలో ఇసుకను లారీపై తరలిస్తుండగా చౌడువాడ కూడలి వద్ద పట్టుకున్నట్టు ఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపారు. లారీపై కేసును నమోదు చేశామని, పట్టుబడ్డ లారీకి మైన్స్ అధికారులు రూ.25వేల ఫైన్‌ను విధించారని తెలిపారు.

సండే క్లాసిఫైడ్స్ | సాక్షి

Real Estate

■ విజయవాడ to హైదరాబాద్ హైవే ఫేసింగ్ కమర్షియల్ ల్యాండ్ 4 ఎకరాలు కలదు. ఐకానిక్ బ్రిడ్జికి 300మీటర్స్‌లో కోర్‌క్యాపిటల్ అమరావతికి 7కి.మీ దగ్గరలో. సంప్ర: 93477 56501. [N-1237205]

FLAT FOR SALE

■ పెందుర్తి BRTS Road కి 100 Mtr దూరంలో E/F 950 Sft. ఫ్లాట్ అమ్మకానికి కలదు. With Car Parking తో. ఫోన్ : 79814 02766 [V- 0349]

■ Ready to occupy. S/F 3 BHK Flat 1445 Sft., 80 Sft. Car park @ 55L, Along with Registration & GST at Rajeevnagar, Kurmannapalem. Ph : 80968 84445 [V- 12089]

■ 3 BHK 2 Flats for sale @ Dasapalla Hills, Viceroy Heights, (1386 sft 1.5cr), (1226 sft 1.3cr), Negotiable, East, West Facing, Call: +91 9949433499 [HA-5016]

HOUSE FOR SALE

■ 2 BHK Independent House, 242 Sq. yrds. Newly Constructed, Build up Area, 1240 Sft. with Car Parking, South Facing (VUDA) at Rajula Tallavalasa. Ph: 81212 71313, 81212 51313. [V- 2665]

LAND FOR SALE

■ 7.55 ఎకరాల వ్యవసాయ భూమి యలమంచిలి నుండి అడ్డురోడ్డు వెళ్లే NH-5 రోడ్ దారి గోకులపాడు దగ్గరలో గెడ్డపాలెంకు వెళ్లే (NH-5 నుండి 2 KM) 30 Feet రోడ్డును ఆనుకొని, రెండు బోర్లతో కలదు. Ph: 91773 10510. [V- 2662]

■ పెందుర్తి - ఆనందపురం హైవే గండిగుండం దగ్గర రామవరంలో 16 సెంట్లు (N/F) & నీలకుండీలు గిడిజాలలో VMRDA అప్రూవ్ 120, 123, 163, 173 గజాలు, గజం: 6వేలు. & గొరింటలో తారురోడ్డు ఆనుకొని 2 ఎకరాలు & నర్సీపట్నం - బలిఘట్టం లే అవుట్‌లో 195 గజాలు & లంకెలపాలెం హైవే ఆనుకొని 656 గజాలు (N/F). Ph:98851 66445. [V- 823821]

PLOT FOR SALE

■ విజయనగరం అయినాడ జం॥ 5వ బెటాలియన్ ఎదురుగా VMRDA అప్రూవ్ గేటెడ్ కమ్యూనిటీ 200 చ॥గ॥, E/F ఇంటిస్థలం 40 Ft రోడ్డుతో అమ్మకమునకు కలదు. ఫోన్ : 94625 55999 [V- 3190]

■ 400 Sq. yards walkable Distance from Akkireddipalem Bus Stop. Jirayithee Land, Entrance 10 Feet Road. Ph : 99481 85588 [V- 786836]

■ జన చైతన్య చింతలపాలెం ఫేజ్ : II వుడా లే అవుట్‌లో 200 గ॥లు & ఫేజ్ IV లో 400 గ॥లు, ఈస్ట్ ఫేస్‌లో ప్లాట్స్ అమ్మబడును. సంప్ర : 73960 58058, 99669 19638 [V- 823853]

■ 6 లక్షలకే 111 గజాలు, GVMC 77 వార్డు పరిధిలో 130 బిట్లు. ఇల్లులు, బస్సులు, రైతుబజారు, షాపులు, వాటర్, ఎలక్ట్రికల్ అన్ని కలవు. ఫోన్ : 73864 14017 [V- 786932]

■ Commercial Plots for Sale in Bhogapuram @ adjacent to the International Green Field Airport. Interested Investors can. Ph : 97041 17055 [V- 6529]

■ 240 Yds., S/F, 33' Road Appd. Plot at Dopperla Nr. Atchatapuram. 800 Mts. to 200' Road. Sq. Yd : 8000/. Time : 6 Months. Ph : 98850 32799 [V- 780485]

■ VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న, కంచికచర్ల శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలతో చ॥గ॥ 1,900/- నుండి 18,500/- ఇళ్ళ ప్లాట్స్, ఫామ్‌హౌస్ ప్లాట్ సెంట్ 1,90,000/- సంప్ర: ✆ 73372 42575 [B-56]

■ Vuda Approved Plots for Sale. 311 Sq.yds, 40x70 S/F, (33" Road). Clear Title, Kodandarama Layout, Timmapuram. Kapulauppada. 500 mts from Beach Road. Brokers excuse.Ph: 95915 97984, 85006 54961 [V- 776799]

■ Plot for Sale, VUDA Plot 250 Sq.Yds near Sujathanagar & Laxmipuram, 95th ward, GVMC. Ph : 80192 24991, 99088 51659 [V- 1909]

R/E WANTED

■ ప్రముఖ విద్యా సంస్థకు కొమ్మాది మరియు రాజుల తాళ్ళవలస హైవేకు దగ్గరలో 1.50 (ఎకర యాభై సెంట్లు) స్థలము కలిగి 40,000 Sft. బిల్డింగ్ కట్టి అద్దెకు ఇచ్చుటకు ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరును సంప్ర. ✆ 89191 27061 [V- 786838]

SITE FOR SALE

■ **@Anandapuram / Bhogapuram Gated Com. VUDA Site for Sale. Ready Consn. Loan Fac. Rates Rising. Ph : 94923 39953, 63054 80764 [V- 2649]

TOLET

■ 1500 Sft. అద్దెకు ఇవ్వబడును. గొడౌన్‌కు, ఆఫీసుకు మరియు ఇల్లుగానైనా @ మాధవధార ఉడాకాలనీ, ఇండియన్ బ్యాంక్ ఎదురుగా, కళింగనగర్ పార్క్ దగ్గర. ఫోన్ : 99484 16919, 99859 48809 [V- 707]

TOLET / COMMERCIAL

■ Rent or Lease for Commercial purpose 3 BHK 4th Floor, N/F, Pearls Enclave on Highway. Near Isukathota Jn. Ph : 91217 30309, 77319 69798 [V- 12532]

సాక్షి రియల్టీ — రియల్టీ సమాచారం కొరకు లాగాన్ కండి www.sakshi.com

Services

BUSINESS OFFER

■ ద్వారకాఎంటర్‌ప్రైజెస్‌పేపర్‌ప్లేట్స్ & LED మిషన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 9310515624, 8800496710 [G-2157]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 12484]

T.V. REPAIR

■ SVS TV రిపేర్స్ : 83677 16961 LED TV, Android TV, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం॥ Ex, 5 సం॥ వారంటీ కలదు. [V-823825]

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-2677]

Wanted

■ Join as LIC Agent / Advisor మీ సంపాదన మీ ఇష్టం.. మీ చేతిలోనే.. అది LIC ఏజెంట్‌గానే సాధ్యం.. ఒకసారి ప్రయత్నించి చూడండి. నిరుద్యోగులు, మహిళలు, రిటైర్డైనవారు మి॥ 10th పాసైవుంటే చాలు. బొమ్మిడి సత్యనారాయణ. 98480 17499 [V- 2644]

■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ పురుషులు కావలెను.Qul:-10th-డిగ్రీ,sal: 20k-30k మీ అడ్రస్ వాట్సాప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 90306 12463 [G-9013]

■ 26 Years of Journey, No-1 Company in Vizag. Job Mela, Best Opportunity for House wives / Students / Business Persons / Retired Persons. Earn Montly Rs. 1-2 Lakhs. Fixed Salary + Incentives. Free Training & Support. Full / Part Time. Walk in-interview on 25, 26 Aug. 10 AM - 6 PM Near Ramatalkies Jn. Ph : 97047 86851 [V- 3189]

■ Job in MNC Compnay Qlf : 10th. Mobile Operating Part time or Full time of Jobs Students, Employees, Uneemployed, House wifes, Rtd. Persons. Call : 77029 60599 [V- 12533]

■ ఇండిపెండెంట్ హౌస్‌లో పనిచేయుటకు వాచ్‌మేన్ ఫ్యామిలీతో కావలెను. మంచి జీతం, వసతి ఇవ్వబడును. విశాఖపట్నం. ఫోన్ : 62812 37197 [V- 1059]

■ Wanted Plumber + Electrician (2 No's), Office Assistant (1 No's) Contact : Happy Homes Gated. Ph : 99490 07097, 99850 36322 [V- 4058]

■ విశాఖపట్నంలో గల ఒక ప్రముఖ కేటరింగ్ సంస్థలో పనిచేయుటకు అనుభవం గల బిరియాని మాస్టర్లు కావలెను. ఫోన్: 98487 09850, 91828 28978 [V- 2674]

■ విశాఖపట్నంలో ప్రముఖ కేటరింగ్ సంస్థలో పనిచేయుటకు బాయ్స్ Cum సూపర్‌వైజర్స్ కావలెను. ఫోన్: 98487 09850, 91828 28978 [V- 2673]

■ Comliqa International సంస్థ నందు వర్క్ చేయుటకు M/F Executives కావలెను. Age : 18-35, Sal : 20,000 - 25,000 _ Insentives. (6 నెలల తరువాత మేనేజర్ గా ప్రమోషన్) ✆ : 96767 58943 [V- 6539]

■ YouTube Channel required M/F Exp. Content writers to Webseries & Shorts / reels. Digital media Operator (F) also. 89776 36483. [V- 12524]

■ ఫర్నిచర్ షోరూమ్‌కు కార్పెంటర్స్ కావలెను. వయస్సు 35 సం॥లోపు, జీతం : 30 వేలు నుండి 45 వేలు & కార్పెంటర్ హెల్పర్స్ కావలెను. జీతం : 18వేలు. ఫోన్ : 77299 49079 [V- 12520]

■ సెల్‌ఫోన్ రీఛార్జ్‌లద్వారా ప్రతినెల 100కి రూ. 8 Cashback . Coming Soon: ఆన్‌లైన్ సర్వీసుల ద్వారా Cashback ఐడియాను మీరు 1200తో కొన్న తర్వాత కొనిపించడంద్వారా రూ.500 స్పాన్సర్‌షిప్ ప్యాకేజీలో!!. ఫోన్: 63001 72408 [V- 2655]

■ ప్రముఖ నేషనలైజ్డ్ బ్యాంక్ హోమ్‌లోన్స్‌లో ఫీల్డ్ వర్క్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ & Sr. ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. జీతం : 15000 - 20,000 + ఇన్సెంటివ్స్. NAD, వైజాగ్. సంప్ర : 85229 78149 [V- 823823]

■ @@ISO Company needs for Vizag Branch. *Ast. General Manager (Gulf Return) & *Admn. Manager (Exp. 5Yrs+). Ph : 98485 51846 [V- 2648]

■ Teacher Jobs for Female 10th / Inter / Degree. Age 20 to 40. We provide Free Teacher Training / Certificate / Job and Salary up to 15K. Gajuwaka / Kurmannapalem. Ph: 80740 51881 [V- 6535]

■ ప్రముఖ హెల్త్ కంపెనీలో జిల్లా వ్యాప్తంగా పనిచేయుటకు టీం లీడర్స్ కావలెను. నో సేల్స్, నో టార్గెట్స్, ప్రతి నెల 15 వేలు నుంచి 30 వేలు వరకు సంపాదించవచ్చు. పూర్తి వివరాలకు కాల్ : 89782 49141 [V- 120105]

■ హరేకృష్ణ హోం కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను,పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి + భోజనం, జీ: 18K. ఫోన్: 96402 58899, 96404 68899 [H-796269]

■ MS కంపెనీలో ఇంటి వద్దనే ఉండి టెలికాలింగ్ చేయుటకు పార్ట్ టైం / ఫుల్ టైం, మేల్ / ఫీమేల్ కావలెను. Qly: 10th, జీతం: 16000 to 18000. ఫోన్: 9550853907,8885238709 [HA-496]

■ Field Officer Required in Visakhapatnam (Hindi Language Must) Contact: 8956391026 / 9096544567 Email: aggroupngp@gmail.com [DA-527]

■ వి.ఐ.పి.ల ఇంట్లో పిల్లలను చూసుకోవడానికి పిల్లల పోషణ (Baby Care) 18 సం॥ల నుండి 55 సం॥ల లోపు అనుభవం ఉన్న స్త్రీలు కావలెను. జీతం 15000/- నుండి 22,000/- వరకు 24/7 రూం+ఫుడ్ ఫ్రీ. హైదరాబాద్ VSP పనిచేయుటకు & సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్ చేయుటకు. ✆ : 97056 13881, 73825 13881 [R-1229037]

■ రాజమండ్రి, విశాఖపట్నం, కర్నూల్ ఏరియాలో లోకల్ సేల్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. జీ: 20K-30K. Ph: 9347311065/ 9505393395 [H-804860]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడీ సూపర్ వైజర్స్, నర్సులు, కాంపౌండర్స్, ఆయాలు,వాచ్‌మెన్స్,హౌస్‌కీపింగ్, భార్యాభర్తలు కావలెను. 9391036931, 9246585901 [HA-14548]

www.sakshi.com

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

- అద్దెకు
- అమ్మకం
- రియల్ ఎస్టేట్
- ఫర్నీచర్స్
- ఆటోమొబైల్స్
- కంప్యూటర్స్
- సర్వీసెస్
- కావలెను

అనకాపల్లి	: 9010546644
యలమంచిలి	: 9951602901
చోడవరం	: 9010210265
నర్సీపట్నం	: 9010234557
పాడేరు	: 9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా నాలుగు లైన్లు రూ.475/- అదనపు లైను రూ.100/- + 5% జి.ఎస్.టి. అదనం